నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

గురువారం 5 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 5, 2023
NAGARKURNOOL
పేజీలు : 12 PAGES


- కేసీఆర్ ఒక నమ్మకం.. కాంగ్రెస్‌ది నాటకం..
- రేవంత్ ఇప్పుడైనా రైతులకు క్షమాపణ చెప్పు
- తెలంగాణ వస్తే చీకటైదన్న మాజీ సీఎం కిరణ్‌కుమార్ బతుకే చీకటైంది..
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

మూడు గంటల కరెంట్ కావాల్నా.. 24 గంటలు కరెంట్ కావాల్నా? అని సభికులను మంత్రి హరీశ్‌రావు చేతులెత్తమన్నారు. దీంతో 24 గంటల కరెంట్‌కు సభికులు పెద్ద ఎత్తున చేతులెత్తగా.., మూడు గంటల కరెంట్‌కు ఒక్కరు కూడా చేతి ఎత్తలేదు.. ఇగో గిద్నె తేలిపాయె.. రాబోయే ఎలక్షన్లో గులాబీ పార్టీకి హ్యాట్రిక్ ఖాయమన్నారు.



మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

- సాగునీటితో పూర్తిగా సస్యశ్యామలం చేస్తాం
- వచ్చే ఐదేండ్లలో ఏం చేయాలో ఆలోచిస్తున్నాం..
- కేసీఆర్ వచ్చాకే ఈ ప్రాంతవాసుల జీవితాల్లో వెలుగు
- ప్రతి నియోజకవర్గానికి వంద పడకల దవాఖాన
- బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి
- మన మ్యానిఫెస్టో వస్తే ప్రతిపక్షాలకు మైండ్‌బ్లాంకే..

# పాలమూరు నీటితో రైతుల పాదాలు కడుగుతాం

'పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సాగునీటితో పూర్తి స్థాయిలో సస్యశ్యామలం చేస్తాం.. కృష్ణా జలాలను ప్రతి గుంటకు పారించి రైతుల పాదాలు కడిగి వారి రుణం తీర్చుకుంటాం.. కేసీఆర్ సీఎం అయ్యాకే ఉమ్మడి జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు సంతరించుకున్నాయి.. వలసలు దూరమై.. ఉద్యోగ, ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగింది.. సిరుల పంటలు పండి రైతులు ఆర్థికంగా ఎదిగారు'.. అని ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా కోస్గి, మక్తల్, వనపర్తి జిల్లా కొత్తకోటలో మంత్రి పర్యటించారు. మదనాపురంలో 136 డబుల్‌బెడ్రూం ఇండ్లను ప్రారంభించారు. అలాగే మూడు ప్రాంతాల్లో బహిరంగ సభల్లో ఆయన మాట్లాడారు. వచ్చే ఐదేండ్లలో రాష్ట్రంలో ఏం చేయాలో ఇప్పటి నుంచే ఆలోచిస్తున్నామన్నారు. త్వరలో ప్రకటించే బీఆర్ఎస్ మ్యానిఫెస్టో చూస్తే ప్రతిపక్షాల మైండ్ బ్లాంక్ కావడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ అంటే నమ్మకం.. అదే కాంగ్రెస్‌ది నాటకమని విమర్శించారు. 24 గంటల కరెంట్ కావాలా..? 3 గంటల కరెంట్ కావాలా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు లీడర్ లేడు.. బీజేపోళ్లకు క్యాడర్ లేదని ఎద్దేవా చేశారు.

*- మహబూబ్‌నగర్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

సెంటర్ స్ప్రెడ్‌లో..



వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలో డబుల్‌బెడ్రూం ఇండ్లను ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



వనపర్తి జిల్లా కొత్తకోట మండలకేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభకు హాజరైన ప్రజానీకం

## రేవంత్‌ను నమ్మితే గోసపడుతాం

- మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి



మొల్లమాంబ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## అహర్నిశలు పనిచేస్తున్నాం..

వివరాలు 8లో..

- అన్ని వర్గాల అభివృద్ధికి పాటుపడుతున్నాం
- కులమతాలకతీతంగా పాలన
- తెలుగు తొలి కవయిత్రి మొల్లమాంబ
- క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- పాలమూరులో మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనం, మొల్లమాంబ విగ్రహావిష్కరణ



రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

- వనపర్తిని కోనసీమగా చేశాం
- సీఎం కేసీఆర్ వెన్నంటే ఉంటా..
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- ఘనంగా పుట్టినరోజు వేడుకలు
- దివ్యాంగులకు స్కూటీల పంపిణీ
- వనపర్తి, పెద్దకొత్తపల్లి, కోడేరు మండలాల్లో పర్యటన

8

## నా జీవితం ప్రజాసేవకే అంకితం